నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఎక్స్ రే మిషన్ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని గొర్రె గుంట క్రాస్‌రోడ్ సమీపంలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఎక్స్ రే మిషన్‌ను బుధవారం సూపరింటెంట్ డాక్టర్ సాగర్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ సాగర్ మాట్లాడుతూ ఎన్నో నెలల నుండి హాస్పిటల్‌కు ఎక్స్ రే మిషన్ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఎక్స్ రే మిషన్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్స్‌రే మిషన్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ యుగేందర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఉమాకాంత్ పాల్గొన్నారు.



రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించిన
యువకుడిని కాపాడిన హోంగార్డ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్‌లో బుధవారం ట్రెన్ కింద పడి చని పోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని వరంగల్ ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు రవి ప్రాణాలకు తెగించి కాపాడాడు. యువకుడి ప్రాణాలు కాపాడిన హోంగార్డ్‌ను స్థానికులతో పాటు సీపీ అంబర్ కిషోర్ ఝూ, ఏసీపీ సత్యనారాయణ, సీఐ శ్రీధర్ అభినందించారు.





కల్వర్టులు లేక ప్రజల ఇక్కట్లు..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక, గోపనపల్లి, అనంతారం గ్రామాలను కలిపే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు సక్రమంగా కొనసాగక వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో ఈ రహదారిపై ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. అయితే ఈ రోడ్డుపై రోడ్డు ప్రాంతాల్లో కల్వర్టులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. వాహనాల ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా 2 కల్వర్టులను నిర్మించాలి. మొదటి కల్వర్టు కొంకపాక శివాలయం వద్ద, రెండో కల్వర్టు గోపనపల్లి చెరువు మత్తడి దగ్గర తప్పనిసరిగా కల్వర్టులను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ రెండు ప్రాంతాలలో కల్వర్టు లేకపోవడం వలన రోడ్డుపై నుండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వాహనాలు, ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వేసవిలో వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి : ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వడ్డూరి కుమార్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి. వర్షాకాలం రాక ముందే పనులు పూర్తి చేసి ఆయా గ్రామాల ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చూడాలి. వర్షాకాలం ప్రారంభమైందంటే నిర్మాణ పనులు సాగవు. కాబట్టి సంబంధిత అధికారులు దీనిపై వెంటనే చొరవ తీసుకుని నిర్మాణ పనులు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి.

విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి

నవ తెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీన్ డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన సమావేశంలో హకీమ్ నవీన్ మాట్లాడుతూ టెట్ పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై భారం పడుతుందన్నారు గతంలో ఒక్క పేపర్ రాస్తే రూ.200, రెండు పేపర్లకు రూ 300 ఫిజు చొప్పున ఉండేది కానీ, ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఒక పేపర్ కి రూ.1000 రూపాయలు రెండు పేపర్లకి రెండు వేల రూపాయల ఫీజు పెంచడం వలన నిరుద్యోగులపై అధిక ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేల రూపాయల ఫీజులు కట్టి కోచింగ్‌లు తీసుకొని ప్రభుత్వ అసమర్థత వల్ల పరీక్షలలో అవకతవకలు జరిగి, నిరుద్యోగులు ఆర్థికంగా మానసికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని కస్నాతండా చెందిన పానుగంటి అశోక్ కుటుంబ సభ్యులతో గొడవపడి ఈ నెల 25న ఇంట్లో నుండి వెళ్లిపోయినట్లు భార్య పానుగంటి ప్రవీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సమస్యల విషయంలో గొడవ పడి ఫోను, మోటార్ సైకిల్‌ను ఇంటి వద్దనే విడిచిపెట్టి వెళ్లిపోయారన్నారు. నెక్కొండ వైపుగా వెళుతున్న టూ వీలర్‌పై లిఫ్ట్ అడుక్కొని పోయాడని, బంధువుల ఇండ్లలో చుట్టుపక్కల వెతికిన తన ఆచూకీ దొరకలేదని ఆచూకీ తెలిసినవారు సంబంధిత పోలీస్‌స్టేషన్కు సమాచారం అందించాలన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు

నవతెలంగాణ-పర్వతగిరి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతుబంధు పథకం వర్తింపజేయడంతో పాటు బ్యాంకు రుణాలు ఇప్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంపెల్లి బాబు డిమాండ్ చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం రైతు సంఘం మండల కన్వీనర్ జంగ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కౌలు రైతుల మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పంట పెట్టుబడి సాయం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం కౌలు రైతులకు వర్తింపజేయక పోవడం దారుణమన్నారు. గిట్టుబాటు రేటు ఒకవైపు ఇవ్వకుండా రెండోవైపు రైతుల్ని అప్పుల్లోకి నెట్టేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన గిట్టుబాటు ధరలు కూడా రైతాంగానికి గిట్టుబాటు గాని పద్ధతులలో ప్రకటించారని, వాటిని వెంటనే పునసమీక్షించి పత్తికి రూ.13వేలు, వరికి కింటాలుకు రూ.3వేల చొప్పున ధర నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని చెబుతున్నప్పటికీ దానికి సంబంధించిన విధివిధానాలు ఇంత వరకు రూపొందించలేదన్నారు. వెంటనే ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసావర్తించేలా విధివిధానాల రూపొందించడంతో పాటు రైతాంగానికి గుర్తింపు కార్డులు జారీ చేసి పంట రుణాలను కూడా ఇప్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతులు సంఘటితంగా ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో అధ్యక్షునిగా బానోతు మోహన్, కార్యదర్శిగా లావుడియ కిషన్, కొల్లూరు రవి, నునావత్ బాలు లను ఉపాధ్యక్షులుగా, ముడిదెల దేవేందర్ బానోతు రమేష్ లను సహాయ కార్యదర్శిగా నియమించి 20 మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసి యాకోబు, మండల నాయకులు పోడేటి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్కా ప్రశాంత్

నవతెలంగాణ-వరంగల్

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా 36వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చుక్కా ప్రశాంత్ అన్నారు. మహాసభలను పురస్కరించుకొని గోడ పత్రిక ఆవిష్కరించారు. అనంతరం చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా వ్యవస్థ ఏ విధంగా కాపాడుకోవాలి, భవిష్యత్తు పోరాటాలు, పునాదులను వేసేలా ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమంలో ముందుండి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకుల పాఠశాలలో మెరుగైన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, అధిక ఫీజులను అరికట్టాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగానే పూర్తిగా విస్మరించి విద్యను ప్రైవేటీకరించాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు తగ్గించి విద్యారంగంలో మూఢ విశ్వాసాలు మూఢనమ్మ కాలు జ్యోతిష్య శాస్త్రాలను చెప్పించే ప్రయత్నం చేస్తుందని అన్నారు అదేవిధంగా కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. జిల్లా మహాసభలకు మేధావులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాజు, అఖిల్, ప్రభుదాస్, రత్నం, సురేష్, శిరీష, మానస, సుమలత, హర్షిత తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

తూర్పు ప్రజలకు అందుబాటులో ఉంటా

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ఓ సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కొండా సురేఖ-మురళీధర్‌రావు దంపతులు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పు ప్రజల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. గత ఎన్నికల సమయంలో తమ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసినా, భయపడకుండా మమ్మల్ని గెలిపించుకున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేసిన ముఖ్యమైన వ్యక్తుల్లో కొండా మురళి ఫోన్ కూడా టాపింగ్ చేయబడిందని వివరించారు. వర్షాలు కురిస్తే వరంగల్ నగరం మొత్తం గతంలో మునిగిపోయేదని, ఇప్పటి నుండి అలాంటి పరిస్థితులు తలెత్తమన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని, వరంగల్ ఉమ్మడి జిల్లా ఉన్న ప్రతి దేవాలయాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. దేవాలయ భూములు దేవునిపై పాస్‌పుస్తకాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ, స్పెషల్ ఆఫీసర్ పాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం తైబజార్ వేలం ఖరారు అయింది. ఈ వేలం 1 ఏప్రిల్ 2024 నుండి 31 మార్చి 2025 ఆర్థిక సంవత్సరానికి సంతలో వసూలు చేసే అధికారం ఉంటుందని, ఇందుకుగాను రూ.33, 95000 వేలకు ఎస్కే సద్రమిన్‌సాలెహ దక్కించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహినోద్దిన్, గ్రామ పంచాయతీ సిబ్బంది యాకయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా ఆలయ నిర్మాణ పనులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ శ్రీరంగనాయకుల గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఏప్రిల్ నెలలో జరిగే శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి త్వరిత గతిన పనులను పూర్తి చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ తెలిపారు. ఈ నిర్మాణానికి అధిక మొత్తం విరాళాలు అందజేస్తున్న వడ్లకొండ స్థానికులకు, సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా 'రమేష్'

నవతెలంగాణ-సంగెం

పరకాల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన జనగాం రమేష్‌ను నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బుధవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నన్ను గుర్తించి నియోజకవర్గ స్థాయి పదవి ఇచ్చినందుకు అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేసి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు.

గీసుగొండ : గీసుకొండ మండలానికి చెందిన చాడ కొమరారెడ్డిని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏఐసీసీ సుజాతపాల్ నియామకపత్రాన్ని అందజేశారు. బుధవారం హన్మకొండలోని కాంగ్రెస్ భవన్‌లో సుజాత పాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నియామకపత్రం అందజేయగా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.

స్వీప్ కార్యాచరణను పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య

నవతెలంగాణ-వరంగల్



ఓటర్లను చైతన్య పరచుటకు రూపొందించిన జిల్లా స్వీప్ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమాల కార్యచరణపై సంబంధిత నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఓటర్లను చైతన్య పరచుటకు రూపొందించిన కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నిక ల్లో తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటర్లను ఆకర్షించే విధంగా వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు చేసుకోని అర్హత గల వారిని ఏప్రిల్ 15వ తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా నమోదుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తత ప్రచారం కల్పించాలన్నారు. మహిళ సమాఖ్యల, స్లమ్ లేవల్, టౌన్ లెవెల్ సమాఖ్యల ద్వారా మహిళలు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమం చేపట్టాలని అన్నారు. టీఎల్ఎఫ్‌తో తక్కువ వోటింగ్ శాతం జరిగిన అర్బన్ ప్రాంతాలలోని కాలనీలను, అపార్ట్మెంట్లను గుర్తించి వారికి చైతన్య పరచాలన్నారు. కళాజాతల ద్వారా గ్రామీణ ఓటర్లలో ఓటు హక్కు ప్రాధాన్యత పై చైతన్యం కల్పించాలని అన్నారు. ముఖ్యంగా యువ ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకునేలా నమోదైన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా వినూత్నంగా స్కిట్, 2కే, 5కే రన్, ఫ్లాష్ మాబ్ తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిం చాలన్నారు. ముఖ్యంగా ప్రతి గడపకు ఓటర్ స్లిప్పులు పంపిణీ పక్కగా జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు.ఈ సమావేశంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఆర్వో అయూబ్ అలీ, డీఈఓ వాసంతి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహ మూర్తి, డీపీఓకల్పన, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిడబ్ల్యూఎం సీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణిలతో కలిసి సార్వత్రిక ఎన్నికలకు నియ మించిన ఆయా విభాగాల నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డీఆర్ఓలు శ్రీనివాస్, గణేష్, ఆర్డీఓలు దత్తు, కష్ణవేణి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫామ్స్‌తో..
మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి

35పాఠశాలలో ఒక్కో విద్యార్థికి 2చొప్పున యూనిఫామ్స్
45రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశం
ఒక్క యూనిఫాంకి రూ.50
గిట్టుబాటు కాదనీ మహిళల నిరుత్సాహం..



నవతెలంగాణ-గీసుగొండ

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల యూనిఫాం కుట్టడానికి మహిళ సంఘాలను ఎంచుకుంది. గతంలో జిల్లా విద్యాధికారి నుండి మండల విద్యాధికారి యూనిఫామ్‌లు కుట్టడానికి అగ్రిమెంట్ చేసుకుని ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పే వారు. ఈ సారి సీఎం ఆదేశాల మేరకు డీఆర్డిఏ వారి నుండి మండల మహిళా సంఘాల అధ్యక్షురాలు అగ్రిమెంట్ చేయించుకొని గ్రామాల్లో ఉత్సాహంగా యూనిఫాంలు కుట్టడానికి ముందుకు వచ్చే మహిళా సంఘాలకు మండల మహిళా సంఘ అధ్యక్షురాలు ద్వారా వారికి అగ్రిమెంట్ చేయబడుతుంది. అయితే సంఘాలకు క్లాత్ అందజేసిన సమయం నుండి 45 రోజులలో విద్యార్థులకు అందేలా చూడాలి.

మండలంలో 37ప్రభుత్వ పాఠశాలలు వుండగా ఇందులో వరంగల్ మహానగర పరిధిలో 9పాఠశాలలు, మండల పరిధిలో 28 పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 3097మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కొక్క విద్యార్థి 2చొప్పున అంటే 6194యూనిఫాంలు కుట్టాలి. 3097 మంది విద్యార్థులకు 6194 యూనిఫాంలు కుట్టాలంటే ఇంకా ప్రగతి సమైక్య మండలి సభ్యులు ముందుకు వచ్చి అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంది.

మండలంలోని మనుగొండ గ్రామంలో గల పాఠశాలలో చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టడానికి బుధవారం కొలతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీ సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గిట్టు బాటు కాదు : మహిళా సంఘాల సభ్యులు

ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చొని కొడితే 6నుంచి 8యూనిఫాంలు కుట్టే అవకాశం ఉంది. ఆరు నుంచి 8 కొట్టినప్పటికీ ఒక్కొక్క దానికి రూ.50చొప్పున ఆదాయం వచ్చిన దాంట్లో నుంచి క్లాత్ కటింగ్ చేసిన వారికి ఐదు రూపాయలు పోగా రూ.45 రూపాయలే మిగులుతాయి. మిగతావి ఉక్కులకి, నిక్కరు జిప్పులకి రూ.20 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఇక మాకు మిగిలేది రూ.25 రూపాయలు మాత్రమే అంటే 6 కుడితే 150 రూపాయలు మిగులుతాయి. ఒక్కరోజు కూలికి పోతే రూ.300 నుంచి 400 సంపాదించుకోవచ్చని, యూనిఫాం కుడితే గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదని మహిళలు నిరుత్సాహపడుతున్నారు.

మహిళలు ఉత్సాహంగా ముందుకు రావాలి : ఏ.సురేష్‌బాబు

కుట్టు విద్య నైపుణ్యం కల్గిన ప్రతి మహిళ ఉత్సాహంగా ముందుకు వచ్చి అగ్రిమెంట్ చేసుకోవాలి. గ్రామాల్లోని మహిళా సంఘాలు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలలో యూనిఫామును కుట్టడానికి అగ్రిమెంట్ చేసుకుని సకాలంలో విద్యార్థులకు అందే విధంగా చూడాలి.

డీసీసీబీ నూతన ఆడిటోరియం ప్రారంభించిన చైర్మన్ మార్నేని



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో డీసీసీబీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం నక్కలగుట్ట లో నూతనంగా నిర్మించుకున్న ఆడిటోరియం బుధవారం మహాజనసభ సభలో బ్యాంకు మార్నేని చైర్మన్ రవీందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ గత నాలుగు సం వత్సరాల నుండి 535.33 కోట్లు ఉన్న లోన్ ఔట్ స్టాండింగ్‌ను రూ.1351.33 కోట్లకు తీసుకెళ్లామని ఇందులో రైతులకు క్రాప్ లోను 8578 మంది రైతులకు రూ.196 కోట్లు, ఎల్‌టీ రుణాలకు సంబంధించి 3840 మంది రైతులకు రూ.26 కోట్లు, ఎస్‌హెచ్‌జీ రుణాలు 140 మందికి రూ.85 కోట్లు, జేఎల్‌జి రుణాలు 22 మందికి రూ.7 కోట్లు, పిఎంఈజీపి 86 మందికి రూ.10 కోట్ల రుణాలు ఇచ్చామని మొత్తం ఈ నాలుగేళ్లలో కమిటీ వచ్చిన దగ్గర నుండి కొత్తగా 30,500 మందికి రూ.810 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మాడుగుల రమేష్, నాయిని రంజిత్, దొంగల రమేష్, చెట్టుపల్లి మురళి, ఎస్.నరసింహా రావు, ఎర్రబెల్లి గోపాలరావు, కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చాపల యాదగిరి రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, పోలేపాక శ్రీనివాస్, ఎలగం రవిరాజ్, అన్నమనేని జగన్మోహన్‌రావు, కొండ నరేందర్, ప్రదీప్ చందర్, డిస్టిక్ కోపరేట్ ఆఫీసర్లు జి.నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల చైర్మన్లు, బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం శ్రీధర్ డీజీఎంలు రోహిణి, దమయంతి, కురువ నాయక్, ఏజీఎంలు రాజశేఖర్, నవీన్, రాధిక , కళ్యాణి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఈవీఎంల పనితీరు పరిశీలన



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికా రులకు ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) పనితీరుపై బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించా రు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదీన ఈవీఎంల పనితీరు, ఏవిధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారులకు మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి ప్రత్యక్ష అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, రవి, రాంబాబు, పర్వీ, శివకోటి, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన 56వ డివిజన్ కార్పొరేటర్



నవతెలంగాణ-నయింనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ కు మరో ఎదురు దెబ్బ తగిలింది. బుధవారం 56వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ సిరంగి సునీల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు200 మంది వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సమక్షంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి కిసాన్ సెల్ చైర్మన్, టీపీసీసీ క్రమశిక్షణా సంఘం చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, రుద్వేగ్‌రెడ్డి, జన్ను అనిల్, 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రవీందర్‌రెడ్డి, కందుకూరి పూర్ణచందర్, రజినీకాంత్, బొమ్మ చంద్రమౌళిగౌడ్, వియ్యాల సునీత, రావుల వెంకటరమేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని నీరుకుళ్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర దేవా లయాన్ని పరకాల ఎమ్మె ల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కుటుం బ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వరుణ్‌గాంధీ, అక్కల కుమార్, ప్రేమచంద్ సత్యనారాయణ, లింగన్న, కుసుమ రాజు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఏపీవో



నవతెలంగాణ-దామెర

మండలంలోని ఉపాధి హామీ పనులను దామెర, ఒగ్లాపూర్‌లోని ఈరాయి చెరువులో చేపడుతున్న చెరువు పూడికతీత పనులను ఏపీఓ శారద బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ వేసవి ఎండలు ఎక్కువగా పనులను ఉదయం నుండి మధ్యాహ్నం 11 వరకు పూర్తి చేయాలన్నారు. పనులు జరుగుచున్న చోట మంచినీటి వసతితోపాటు ప్రథమ చికిత్సపెట్టెలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అవసరానికి అనుగుణంగా ఉంచినట్లు ఆమె తెలిపారు. ప్రతీ కూలీకి రోజువారి వేతనం రూ.272లు వచ్చేలా కొలతలు ఇవ్వాలని క్షేత్రసహాయకులను ఆదేశించారు.

సొంత గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పను లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కువ సంఖ్యలో కూలీలు పాల్గొని పనులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

ఎర్రగట్టు జాతరలో శ్రీవారికి విశేష పూజ

- భక్తులతో పోటెత్తిన ఆలయ ప్రాంగణం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలం అంబాల క్రాసురోడ్డు శివారు ఎర్రగట్టు జాతర శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజ బుధవారం శ్రీవారికి విశేష పూజ, కుంకుమార్చన, హరతి, ప్రసాదవితరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావు, 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ పూజారులు ఆరుట్ల శ్రీనాథచార్యులు, వేదాంతం పార్థసారదాచార్యులు వేదమంత్రోచ్చరణల నడుమ భక్తి ప్రపత్తులతో శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ రోజు వెంకన్న జాతరకు భక్తుల సంఖ్య పెరగడంతో ఆలయ ప్రాంగణ భక్తులతో కిటకిటలాడింది.

వెంకన్నను దర్శించుకున్న ప్రజాప్రతినిధులు ....

ఎర్రగట్టు వెంకన్న జాతరను బుధవారం పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారి వెంట ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి రమణ, వేల్పుల సదానందం, ఆరెల్లి శ్రీనివాస్, కనపర్తి కిరణ్, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, నరోత్తంరెడ్డి, అల్లం సాయిచరణ్‌పటేల్, పెనుగుల అశోక్‌కుమార్; సంగాల ప్రశాంత్‌కుమార్, చల్లా సుమంత్ యాదవ్, ఆటికం శ్రీనాథ్‌గౌడ్, వీసం సురేందర్‌రెడ్డి, గడ్డం శివరాం, గొర్రె కిరణ్, శీలం పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్యను ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావుతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునికయుగంలో ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని శ్రీరామ దాసు భజన మండలి జిల్లా అధ్యక్షులు మాందాటి రాజు అన్నారు. మండలం లోని పత్తిపాక శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి, అయోధ్య బాలరాముడు దర్శనం, త్రివేణి సంగమం లాంటి పుణ్యక్షేత్రాల సందర్శనకు చేపట్టిన తీర్థయాత్ర బస్సును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులి ఆంజనేయులు, భజన మండలి సభ్యులు రాజన్న, హనుమంతక్క, రాజమణి, శ్రీని వాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీవాత్సవ



నవతెలంగాణ-సుబేదారి

ప్రపంచీకరణనేపథ్యంలోనే ఆధునిక సాంకేతిక విప్లవం కొత్తపుంతలు తొక్కుతోందని, మానవఅభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం నిత్యావసరమైందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు చేతన్ శ్రీవత్సవ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఫినెటిక్ విప్లవం' అనే అంశంపై బుధవారం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఫినెక్టివ్ విప్లవం రూపాంతరం చెందిందని ఆర్థిక సేవలు పూర్తిగా డిజిటలైజేషన్ అయిందన్నారు. ప్రతి చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్న డిజిటల్ మార్కెట్ విధానం కొనసాగుతుందన్నారు. బ్యాంకింగ్ రంగం పూర్తిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారన్నారు. సాఫ్ట్ టెట్ సిస్టమ్స్ హెచ్‌ఆర్ డైరెక్టర్ కె.నరీన్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ విధానాలతో ప్రపంచం వ్యాపార రంగాన్ని కొనసాగిస్తుందన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారన్నారు. మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేయాలన్న స్మార్ట్ ఫోన్‌తో చేయవచ్చని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్, ఈ కామర్స్ విధానంతో జేబులో జీరో బడ్జెట్‌తో ఆర్థిక లావాదేవీలను కొనసాగించవచ్చని, అయితే ఒకప్పుడు బ్యాంకింగ్ రంగాలు తమ సేవలను మాన్యువల్ విధానములో కొనసాగించేవారని, నేడు బ్యాంకులకు వెళ్లడానికి కూడా అవకాశం లేకుండా సమాజంలోని ప్రతి వ్యక్తి ఏటీఎం, డిజిటల్ కరెన్సీ ద్వారా తమ నిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రొఫెసర్ అమరవీని మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగాల్లో వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్ తో ముడిపడి ఉందన్నారు. బ్యాంకులను పెద్దపెద్ద వారు దోకా చేసి అప్పులఎగ్గొట్టే వారు కూడా సాంకేతికంగానే తమ విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థికలావాదేవీలు నిర్వహించడం, ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహద పడిందన్నారు. డాక్టర్ రమేష్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్. కనకయ్య ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ముఖ్య ఉద్దేశాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, ప్రొఫెసర్ రాజేందర్, డాక్టర్ గిరిప్రసాద్, పీఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్, కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- బర్రెను తప్పించబోయి ప్రమాదానికి గురైన రెండు లారీలు
- అక్కడికక్కడే లారీ డ్రైవర్ మృతి.. మరొకరికి తీవ్రగాయాలు
- స్తంభించిన ట్రాఫిక్... అప్రమత్తమైన పోలీసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారుజామును ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న సిమెంట్ లారీ హసన్‌పర్తి వక్కలగుండు సమీపంలో బర్రెను తప్పించబోయి ప్రమాదానికిగురై ఎదురుగా సిమెంట్ యాష్‌లోడ్‌తో వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సిమెంట్ లారీని నడుపుతున్న డ్రైవర్ బానోతు మోహన్ (40) రెండు లారీల మధ్య చిక్కుకొని నుజ్జునుజ్జయి మరణించగా ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ గాదెం మనోహర్ (40)కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ప్రధాన రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే స్తంభించి పోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే అప్రమత్తమైన హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని ఏఎస్సై జనార్ధన్, కానిస్టేబుల్ రాజయ్యలను అప్రమత్తం చేసి ప్రమాద స్థలంలో గాయపడిని బర్రెనురోడ్డుపై నుంచి పక్కకు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అప్రమత్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. సూ ర్యాపేట జిల్లా మటంపల్లి మండలం బిల్యా నాయక్‌తండాకు చెందిన బానోతు మోహన్ (40) సిమెంట్‌లోడుతో లారీని తీసుకొని కరీంనగర్ వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో హసన్‌పర్తి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద బర్రెను తప్పించే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీని, బర్రెను వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సిమెంట్ లోడు లారీ డ్రైవర్ బానోతు మోహన్ రెండు లారీల మధ్యన చిక్కుకొని అక్కడికక్కడే మృతి చెందగా ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ గాదెం మనోహర్‌తో పాటు బర్రెకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన సీఐ సురేష్ హుటాహుటిన ప్రమాద ఘటనకు చేరుకొని ఏఎస్సై జనార్ధన్, కానిస్టేబుల్ రాజయ్యలను అప్రమత్తం చేసి గాయపడి బర్రెను ప్రధాన రహదారిపై నుంచి పక్కకు తొలగించి, గాయపడిన లారీ డ్రైవర్ మనోహర్‌ను 108 అంబులెన్స్ వాహనంలో ఎంజీఎంకు తరలించగా అతని పరిస్థితి విషమంగా ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు. అనంతరం ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా ఉన్న సిమెంట్ లారీ, యాష్ లారీ లోడ్ ఖాళీ చేయించి భారీ క్రేన్ సహాయంలో పోలీసులు పక్కకు తొలగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు.

త్వరలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- ఏఐసీసీ అధికారి ప్రతినిధి సుజాతపాల్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి ప్రజారంజక పాలన అందిస్తామని ఏఐసీసీ అధికార ప్రతినిధి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ సుజాత పాల్ అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వరంగల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ నేతలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ అకౌంట్‌లను ఎన్నికల కుట్రలో భాగంగా ఫ్రీజ్ చేసిందని కాంట్రాక్టర్ల నుంచి అధిక మొత్తంలో కమిషన్ తీసుకోవడం ద్వారా ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందని ఆరోపించారు. ప్రజాయుద్ధంలో ఓడిపోతామనే భయంతోనే ప్రతిపక్ష ముఖ్యమంత్రులను అరెస్ట్ చేస్తోందన్నారు. కేంద్ర స్వతంత్ర సంస్థలైన ఈడి, సీబీఐలను తమ స్వలాభం కోసం వాడుకుంటూ ప్రతిపక్షాలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా నియ మితులైన వరంగల్ జిల్లా అధికార ప్రతినిధులు రావుల శ్రీనివాసరెడ్డి, నిమ్మాని శేఖర్‌రావు, తక్కలపల్లి రవీందర్‌రావు, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ని యోజకవర్గాల అధికార ప్రతినిధులు బర్ల సహాదేవ్, చాడ కొమురారెడ్డి, జంగం రమేష్, సొంటి రంజిత్‌రెడ్డిలకు నియామకపు ఉత్తర్వు కాపీలను సుజాతపాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామిలు అందజేశారు.

కాకతీయ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నేతల సంబరాలు



నవతెలంగాణ-హన్మకొండ

ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘనవిజయం సాధించిందని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని మొదటి గేటు ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వీట్లుపంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ యూనివర్సిటీలో ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం ఖాయమన్నారు. కొన్ని మతోన్మాద సంఘాలు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు పండిన ఎస్ఎఫ్ఐ కూటమి విజయాన్ని ఆపలేకపోయారన్నారు. ఈ సందర్భం గా వారు జేఎస్‌యు విద్యార్థి సంఘం ఎన్నికల్లో గెలిచినటువంటి విద్యార్థి నాయకులకు విద్యార్థులకు కాకతీయ యూనివర్సిటీ కమిటీ పక్షాన శుభాకాంక్షలు చెబు తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివ ర్సిటీ అధ్యక్షులు సాయికిరణ్, యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి స్టాలిన్, ఉపాధ్యక్షురాలు పరి మిల మంద వికాస్, అనూష, మధు, శిరీష, హాథిరాం జస్వంత్, మంగీలాల్ యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నిమారినా ప్రభుత్వ విద్యా రంగానికి ఒనగూరింది ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నన్నెబోయినతిరుపతి, రావుల రమేష్, గుంటిఎల్లయ్య, మనోహర్‌రాజు, రఘుపతి, వెంకటేశ్వర్లు, జగపతిరావు, బెల్లంకొండ రమేష్, బైరిస్వామి, గోవర్ధన్ ,శ్రీరామ్ సోమేశ్వరరావు, బాసిరి శ్రీనివాసరావు, హరికృష్ణ, గొడిశాల రమేశ్, వెంకన్న,పూదరి రమేష్, చంద్రగిరి లక్ష్మణ్, డాక్టర్ ఎ. లక్ష్మణ్, కొమురయ్య, భాస్కర్‌లు పాల్గొన్నారు.

విష పురుగుకుట్టి రైతు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వరి పొలంలో పనిచేస్తుండగా విషపురుగు కుట్టి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వీరనారాయణపూర్ గ్రామానికి చెందిన నార్లగిరి ఆనందం (58) తన వ్యవసాయ భూమిలో ఆడ, మగ వరినాటు సాగు చేస్తున్నాడు. రోజువారిగా తాడుతో వరి పువ్వును కదిలిస్తున్న క్రమంలో శనివారం అతనికి విషపు పురుగు కుట్టింది. ఆదమర్చి అలాగే రోజువారి పనిచేస్తుండగా బుధవారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూపీఎస్‌సి సీసాట్ -2025 పరీక్ష కోసం 2024-2025 విద్యా సంవత్సరంలో 100 మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్నిరిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్ల కేటాయించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ మైనారిటీస్ స్టడీసర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశం పూర్తిగా ప్రతిభ ప్రాతిపదికన ఉంటుందన్నారు. యూపీఎస్‌సీ సిఎస్ఎటి -2025 సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్నిజిల్లాలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు 2024 ఏప్రిల్ 12 వరకు **www.tmreistelangana.cgg.gov. in** వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 28న ఉదయం 10.30 గంటలకు స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహించబడుతుందని డి డబ్ల్యూఓ తెలిపారు. అర్హులైన ఆసక్తికలిగిన మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని మరిన్ని వివరాలకు ఆన్‌లైన్ **www.tmreistelangana.cgg.gov.in** ఫోన్ నెం. 040-23236112లో సంప్రదించాలన్నారు.

పోలీసుల దాడిపై వరంగల్ సీపీకి ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట

వన్యప్రాణులను వేటాడుతున్న వేటగాళ్లను మందలించి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసినందుకు పోలీసులు తనపై అకారణంగా దాడి చేశారని శాయంపేట మండల కేంద్రానికి చెందిన ఓరుగల్లు వైల్డ్ లైఫ్ జిల్లా కమిటీ సభ్యుడు మారపల్లి సునీల్ పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక బాధ్యులతో కలిసి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు ఫిర్యాదు చేశారు. బాధితుని కథనం ప్రకారం పత్తిపాక గ్రామ శివారులో స్టోన్ క్రషర్ సమీపంలో దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన సాయి, సిరిగిరి పవన్ అను ఇద్దరు వేటగాళ్లు ఉడుతలు పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న తాను తన స్నేహితులతో కలిసి వేటగాళ్లను పట్టుకొని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా శాయంపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి తీసుకెళ్లగా, పోలీస్‌స్టేషన్లో జరిగిన విషయం చెబుతుండగా హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాం నాయక్ తనపై అకారణంగా చేయిచేసుకుని అసభ్య పదజాలంతో దూషించాడని, మరొక కానిస్టేబుల్ ఖలీల్‌కు అప్పగించగా తన పట్ల ఆమర్యాదగా ప్రవర్తించాడని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ వేటగాళ్లతో తనపై అక్రమంగా కేసు పెట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటనపై ఏఎస్ఐ శైలజకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అక్కడ పట్టించుకోకపోవడంతో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యులు, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక బాధ్యులతో కలిసి వరంగల్ సీపీకి తనపై దాడి చేసిన పోలీసులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యులు, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక బాధ్యులు ఇందారం నాగేశ్వరరావు, చెలుపూరి శ్యాంసుందర్, పురుషోత్తం, శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్, శ్రీనివాసులు ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు సునీల్ పై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు.

టెట్ దరఖాస్తు రుసుం తగ్గించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఉపాధ్యాయ అర్హత టెస్ట్ దరఖాస్తు రుసుమును భారీగా పెంచారని, పెంచిన రుసుమును తక్షణమే తగ్గించాలని బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సుమన్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ పరీక్ష ఒక పేపర్ రాసే వారికి రూ.200లు, రెండుపేపర్లు రాసేవారికి రూ.300ల ఫీజు ఉండేదని, ప్రస్తుతం టెట్ దరఖాస్తు ఫీజు ఏకంగా వేయి రూపాయలు పెంచడం, రెండు పేపర్ల రాసేవారికి రూ.2000 పెంచడం దారుణం అని అన్నారు. ఫీజు పెంచడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న7లక్షల మంది నిరుద్యోగులను పరిగణలోకి తీసుకుని టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

భూదాన్ భూములకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-హనుమకొండ

అన్యాక్రాంతమవుతున్న భూదాన్ భూముల రక్షణకు వెంటనే తెలంగాణ భూదాన్ బోర్డు ఏర్పాటు చేయాలని స ర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. బు ధవారం వారు వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అనేక భూదాన్ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని వాటిపై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మైహోం రామేశ్వరరావు లాంటి అక్రమార్కులు వేలకోట్ల విలువచేసే భూదాన్ భూములను ఆక్రమించుకుని కట్టిన ఫ్యాక్టరీలు, అపార్ట్మెంట్లు ,కోటలు కూల్చి నిరుపేదలకు పంపిణీ చేయాలని అందుకు ప్రభుత్వం చేపట్టాలని కోరారు. భూదాన్ భూములలో అవినీతి అక్రమాలు జరుగుతున్న గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా భూదాన్ బోర్డును రద్దుచేసి కోట్ల విలువ చేసే భూదాన్ భూములతో భూదందా చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కమటం ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షులు దిద్దుల రామస్వామి శ్రీనివాసరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి : ఆర్డీవో



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ డి ఎస్ వెంకన్న అన్నారు. బుధవారం ఎన్నికల్లో ఓటు శాతాన్ని పెంచేందుకు 5కే రన్ పోలీస్, రెవెన్యూ పంచాయతీరాజ్, బాలికాశిశు సంక్షేమ శాఖ, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, యాజమాన్యం, ఓటర్లు, ఎన్‌సీసీ విద్యార్థులు, యువతతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం, 85 యేండ్లు పైబడిన వృద్ధులకు ఫారం 12డి ద్వారా ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని అన్నారు. నేను ఖచ్చితంగా ఓటు వేస్తా అనే నినాదంతో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ భీం శర్మ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ ముస్కు రాజు, ఎస్సైలు నాగరాజు వినయ్ కుమార్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ నుండి ఇతర మండలాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, పోలీస్ సిబ్బందితో కలిసి దేవరుప్పుల వాగులో ఇసుకను తరలింపును సందర్శించి దాదాసాహెబ్ కాలనీ వాసులకు వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల మండలం నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని వాగు పరివాహక గ్రామాలను సందర్శించడం జరిగిందని, అక్రమంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లు వాహనాలను నడిపినా వారిపై కఠినమైన కేసులు నమోదు చేయబడతాయని, ఎవరైనా మత్తుపదార్థాలను అమ్మినచో మాకు సమాచారం ఇవ్వాలని, పర్మిషన్ ఉంటేనే తప్పా పర్మిషన్ లేకుండా ఇసుకను, మట్టిని తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని తెలిపారు.



సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి రైస్ మిల్లర్లతో వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 21 శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్లో 80,864 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) 54,179 మెట్రిక్ టన్నులు కాగా 11,350 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయిందని, మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని మిల్లర్లను ఉద్దేశించి ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజూ వారీ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజా రాణి, సివిల్ సప్లైస్ మేనేజర్ డీఎం ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, మిల్లర్ల అధ్యక్షులు బెల్దే వెంకన్న, బజ్జూరి జయ హరి, శ్రీధర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి...

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్ ఫ్యాక్స్, ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉండాలని, జిల్లా వ్యాప్తంగా తాగునీటి వసతి కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హీట్ స్ట్రోక్ పై జిల్లాస్థాయిలో కో-ఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పీహెచ్‌సీల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, థర్మామీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్స్, బీపీ ఆపరేటర్స్, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నారులు, గర్భిణీల దృష్ట్యా ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, పబ్లిక్ స్థలాల్లో తప్పనిసరిగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఎండ వేడి కలగకుండా హమాలీలకు క్యాప్‌లు, క్లాత్‌లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హీట్ స్ట్రోక్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి దామోదర్ రెడ్డి, డీఏవో వినోద్ కుమార్, డీపీవో రంగాచారి, డీసీఎస్ఓ రోజారాణి, డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అవకతవకలతోనే రైతు ఆత్మహత్యలు

- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవకతవకల వల్లనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇవన్నీ కనబడక నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మతి లేకుండా మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామంలో రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పుతూ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకల వల్లనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యాసంస్థల నడుపుతున్న వ్యక్తి అలాగే మాజీ ముఖ్యమంత్రి పక్కనే ఉండే వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం ఆయన వ్యక్తిత్వానికి వదులుతున్నామన్నారు. ఇక్కడి రైతు గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చిలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుమన్ అనే వ్యక్తి మీ అన్నదమ్ముల మధ్యలో ఉన్న భూమిని నీ పేరు ఎక్కడానికి డబ్బులు ఖర్చు అవుతాయని చెప్పడంతో ఆ అధికారికి సుమారుగా నాలుగు నుండి ఐదు లక్షల వరకు ముట్ట చెప్పినప్పటికీ ఏడాదికాలంగా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ తీరా గట్టిగా నిలదీయడంతో నీ పేరు ఆజాగా ఎక్కడం కుదరదని చెప్పడంతో మనస్థాపానికి గురైన రఘుపతి అనే రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన సంఘటనలను గుర్తించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం సరి చేయడానికి ప్రయత్నిస్తుందని ఇవన్నీ గుర్తించకుండా అధికారం పోయిందని అహంభావంలో ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియకుండా పోయిందన్నారు. వీరి వెంట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిడి విద్యనాథ్, దిడ్డిగ రమేష్, తదితరులు ఉన్నారు.

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యను కలిసిన ఎంపీపీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచాలు అందించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

జీడికల్ చెక్‌పోస్టును సందర్శించిన ఆర్డీవో



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో మోత్కూరు ఆలేరు ప్రధాన రహదారిపై ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును బుధవారం స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వెంకన్న సందర్శించి పరిశీలించారు. వాహనాలను తనిఖీలు నిర్వహణను పరిశీలించారు. వీరి వెంట తహాశీల్దార్ వినయలత, ఆర్‌ఐ కిశోర్ పోలీసులు ఉన్నారు.

ఓటు హక్కు పొంది వినియోగించడం అందరి బాధ్యత

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



నవతెలంగాణ-జనగామ

ఓటు హక్కు పొందడంతో పాటు వినియోగించు కోవడంలోనూ మనందరికీ బాధ్యత ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్రీస్తు జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఓటుహక్కు-ఆవశ్యకత అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని స్వీప్ నోడల్ అధికారి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి యువతకు స్ఫూర్తినిస్తున్న స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు పొందటమే కాదని దానిని సద్వినియోగం చేసుకోవడంలోనే మన ఔనత్యం ఉంటుందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా వినియోగించు కోవడంలో యువత సత్తా చాటాలన్నారు. భావి భారత పౌరులుగా ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా యువత వెలుగొందాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుండే పోటీ ప్రపంచంలో పోరాడి గెలిచిన వ్యక్తిగా నేడు ఉన్నత స్థానంలో నిలవగలిగానని ఎవరు ఒకరి కంటే తక్కువ అనుకోవటం సమంజసం కాదని ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటు హక్కు పొందడానికి తమ పేరు నమోదు చేయించుకోవాలని, సమాజాన్ని శాసించే దిశగా మార్గ నిర్దేశనం చేసే విధంగా ఉండాలన్నారు. ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించే వారు తమ ఓటు హక్కును వజ్రాయుధంలా వినియోగించుకోవాలన్నారు. వ్యవస్థను ప్రక్షాళనం చేసే విధంగా యువత పునరాలోచించాలని, నిర్లిప్తత, నిస్తేజం విడనాడాలని, యువత తలచుకుంటే సాధించనిదేది ఉండదన్నారు. అందుకు నిదర్శనంగా కలెక్టర్‌గా తాను ఎదగడంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.

జిల్లా పరిషత్ సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ నిష్పక్షపాత ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం పలు యాప్‌లు రూపొందించిందని అందులో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటు హక్కు పొందటం, సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా ప్రధాన భూమిక పోషించడం వంటి పలు మార్గాలను సూచించినట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి కెమికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ కిషోర్ కోలా, క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ లక్ష్మణ్ సింగ్ అక్రమ సీలింగ్ భూముల్లో...

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

- సీపీఎం ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల శివారులో గల ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ రిజిస్టర్ సంతోష్ కుమార్‌కు అందచేశారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు, లింగాలఘనపూర్ మండల ఇంచార్జ్ రాపర్తి రాజులు మాట్లాడుతూ లింగాలగణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారులో ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ వారికుటుంబ సభ్యులు సర్వేనెంబర్లు193,198,153, 191, 193, 202, 204, 205, 207, 208, 209, 210, 211, 212/12,188, 79, 189, 200, 201లో భూ సీలింగ్ చట్టం ట్రిబ్యునల్‌కు తప్పుడు లెక్కలు చూపి 133 ఎకరాల 31 గుంటలు చెరువు నీటిలో 12 నెలలు నీట మునిగి ఉంటుందని, 19 ఎకరాలు 20 గుంటలు వాగులో పోతుందని,14 ఎకరాల 10 గుంటలలో పశువుల కొట్టాలు ఉన్నాయని మరో పదహారు ఎకరాల 4 గుంటలు సీలింగ్‌లో చూపకుండా తప్పుడు లెక్కలు చూపి అక్రమంగా ఆక్రమించుకొని ప్రభుత్వాన్ని మోసం చేశారని తెలిపారు. ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని, గత 20 సంవత్సరాలుగా ఈ భూమిపై సీపీఎం అనేక పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. హైకోర్టులో కేసు కూడా వేశామని ఈ కేసు నడుస్తుందని తెలిపారు. పై సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్ చేయకూడదని నాటి ఆర్డీవో సంబంధిత సబ్ రిజిస్టర్‌కు డిపిఓలకు లెటర్ రాసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ కొంతమంది ప్రభుత్వ అధికారుల అండదండలతో భూఆక్రమణదారులు రియల్ ఎస్టేట్ దారులు ఈ భూమిని అన్యాక్రాంతం చేస్తూ తప్పుడు సమాచారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తక్షణమే అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఈ భూమిని కాపాడుకునేందుకు పేదలచే గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, లింగాలగణపురం మండల బాధ్యులు తూటి దేవదానం, మండల కమిటీ సభ్యులు రాపోలు సమ్మయ్య, పార్టీ టౌన్ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, నాయకులు మారేడు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై తక్షణం స్పందించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధానంగా వేసవి యాక్షన్ ప్లాన్‌పై సమీక్షిస్తూ ఉపాధి హామీ పనులు, స్కూలు యూనిఫామ్స్, ఎస్‌బిఎం వంటి పథకాలు, మంజూరైన పనుల పురోగతి వంటి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పని చేయని బోరు బావులను మరమ్మతులు చేపించాలన్నారు. ప్రైవేట్ బావులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నర్మెట్ట, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల మండలాలపై దృష్టి పెట్టాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డిఎఫ్ నిధుల క్రింద నియోజకవర్గానికి తాగునీటి వనరుల కొరకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనులపై మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 200 మంది కూలీలు పాల్గొనేలా ఈజీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కూలి పనులలో పాల్గొంటున్న ఎస్సీ, ఎస్టీ కూలీల సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. స్కూలు యూనిఫామ్‌ల కోసం గన్‌పూర్‌స్టేషన్లో 5600 మంది ఉన్నారని వారందరికీ కొలతలు త్వరితగతిని తీసుకొని స్వయం సహాయక సంఘాల లబ్దిదారులకు అందజేయాలన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, సెగ్రికేషన్ షెడ్స్, నర్సరీలు, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలను ప్రతి బుధవారం పంచాయతీ సెక్రటరీలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, డిఆర్డిఏ పిడి మొగులప్ప, మిషన్ భగీరథ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల రూపాయల ప్రజాధనం వృథా..!

- పనులు పూర్తి కాకముందే కూలిపోతున్న సిమెంట్ దిమ్మెలు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన రోడ్ల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నాణ్యత లోపంతో కొద్ది కాలంలోనే ప్రభుత్వం ఆశించి, నిర్మించిన లక్ష్యం నెరవేరకుండా పోతుంది. వివరాలు... గూడూరు నుండి ధర్మపురం వరకు 20 కిలోమీటర్ల రోడ్డును 14 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ పిఎంజిఎస్‌వై నిధులతో ఇటీవల నిర్మాణం పూర్తి చేశారు. గత శుక్రవారం రోజున కేంద్ర పరిశీలన కమిటీ బృందం సంజీబ్ లాహెూన్ అధికారి ఆధ్వర్యంలో (నేషనల్ క్వాలిటీ మెయింటెనెన్స్) ఎన్‌క్యూఎం, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కలిసి రోడ్ నాణ్యతను ప్రమాణాలను పరిశీలించారు. కాగా యిరవెన్ను గ్రామ సమీపంలోని చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా సిమెంటు దిమ్మెలను రోడ్డుకు ఇరువైపులా ప్రమాద హెచ్చరిక కొరకు నిర్మించారు.

దిమ్మల నిర్మాణంకు సరియైన స్టీల్ వాడకుండా లోతుగా పునాది తీయకుండా సిమెంటు దిమ్మెల నిర్మాణం చేయడంతో రోడ్డు వెంబడి పోయే గొర్రెలు తాకగానే దిమ్మెలు విరిగిపోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిమెంటు దిమ్మెల స్థానంలో నాలుగు ఫీట్ల రాతి ఖనీలు పాతినట్లయితే బలంగా ఉండేదని వాహనదారులు, స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, పాదచారులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సిమెంటు దిమ్మెలను తొలగించి రాతి ఖనీలు ఏర్పాటు చేయాలని యిరవెన్ను గ్రామం యువకులు సింగిరెడ్డి నాగరాజు, గాదరి యాకయ్య, ఏదునూరి రామచంద్రయ్య, గాదరి కొమురయ్య, నలుగు ఎల్లయ్య, అనుగు సోమయ్య, గోనె అశోక్ తదితరులు కోరుతున్నారు. ఈ విషయమై సమాచారం కొరకు పంచాయతీరాజ్ డిఈ రామలింగయ్య చారి, ఏఈ ధర్మేందర్‌ను 'నవతెలంగాణ' పాలకుర్తి విలేకరి ఫోన్ ద్వారా సంప్రదించగా సమాధానం రాలేదు.

కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలి :



ఎదునూరి మదార్, ప్రజా సంఘాల నాయకులు

రోడ్డు నిర్మాణం చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌పై అధికారులు తగు చర్య తీసుకుని ప్రస్తుతం ఏర్పాటు చేసిన సిమెంటు దిమ్మెల స్థానంలో రాతి ఖనీలు ఏర్పాటు చేయాలని కోరారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్ కమిషనరేట్ సిపి అంబర్ కిషోర్ ఝా బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి పి..సీతారాం, ఏసిపి భీమ్ శర్మ, సీఐ ముస్కు రాజు, ఎస్సైలు నాగరాజు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం

నవతెలంగాణ-జనగామ

పెరిగినధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జనగామ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహించాలని తీర్మానించారు. అలాగే ఎస్ఎఫ్ఐ జనగాం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మ వీక్ష మాట్లాడుతూ విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు చేస్తుందని, ఐటిఐ చేస్తున్న విద్యార్థులకు కోర్స్ అయిపోయిన వెంటనే స్థానిక పరిశ్రమలలో అప్రెంటిస్, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. పెరిగిన ధరల కనుగుణంగా విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెంచాలని అన్నారు. ఐటిఐ కళాశాలకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని కమిటీ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులను ఐక్యం చేసి విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక....

ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జనగామ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా బి.మనోజ్, కార్యదర్శిగా బి.ఆర్యా, ఉపాధ్యక్షులుగా సుమా, నాగరాజు వినయ్, సహాయ కార్యదర్శిగా మౌనిక, సైదలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రాజు, పల్లవి, మోహన్, రాకేష్, సాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ తల్లి భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి చిత్ర పటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పూల మాలలు ఎసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండలంలోని నేలపోగుల గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ చారబుడ్ల ఆగారెడ్డి, మరాఠీ సత్తమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జెడ్పీటీసీ వంశీధర రెడ్డిలు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటుగా స్థానిక నేతలు మాజీ జెడ్పీటీసీ పోకల శంకరయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మద్దూరు శ్రీను, వంచ నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడిపెళ్ళి శ్రీను, పాక్స్ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, బుషిగంపల ఆంజనేయులు, మాడపు చంద్రయ్య, పల్లా కృష్ణా రెడ్డి, కామిడీ మల్లా రెడ్డి, వార్డు సభ్యులు యాకూబ్, కొడే అంజయ్య, బుఖ్య కృష్ణా, వార్డు సభ్యులు సందేపల్లే శేకర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పప్పు సంతు రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన పండరి భక్తీశ్వర్ గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని బుధవారం గంగం సతీష్ రెడ్డి పరామర్శించి అతని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, సీనియర్ నాయకులు కరికె కరుణాకర్, కందారం కనకచారి, మల్లం రాజమల్లయ్య, ఏళ్ల యాకంరెడ్డి, ఏశబోయిన బాల సిద్ధులు, పుర్మ రామ్‌రెడ్డి, చెట్టే చిన్న అయిలయ్య, యువ నాయకులు మినలాపురం శివకుమార్, పుప్పాల గణేష్, వైలి సుమన్, టేకులపల్లి బాబు, చెట్టే శ్రీకాంత్, మినలాపురం రాజు, మినలాపురం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరాఠీ సత్తమ్మ మృతి చెందగా మరాఠీ స్వామి, మరాఠీ అబ్బులు కుటుంబాన్ని బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా క్వింటా బియ్యాన్ని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిళ్ళ నర్సయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్, గొలనకొండ నాగరాజు, జనగాం నరసింహ, గుగ్గిళ్ళ ప్రభాకర్, గుగ్గిళ్ళ నాగరాజు, బాకీ అశోక్, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ కొమరయ్య, గుగ్గిళ్ళ అబ్బాయిలు, మైల ఉప్పలయ్య, మైల సాయిలు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో అంగరంగవైభవంగా నాభిశీల ప్రతిష్ఠా

నవతెలంగాణ-గార్ల



మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నాభిశీల ప్రతిష్టను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయం, అంజనేయ స్వామి దేవాలయం, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేపట్టారు. కన్నుల పండుగ నిర్వహించిన ఈ బొడ్రాయి మహోత్సవాలలో పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవితా, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎంపీలు పోరిక బలరాం నాయక్, అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, ఎంపిపి బట్టు నాగరాజు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి తదితరులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులకు మహ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

మానుకోట కోర్టులో ఈ-సేవ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్ వర్చువల్ విధానం ద్వారా బుధవారం సాయంత్రం ప్రారంభించారు.అనంతరంమాట్లాడుతూ ఈ-సేవా కేంద్రం ద్వారా కేసు స్థితిగతులు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచార వివరాలను సర్టిఫై కాపీలను పొందవచ్చని తెలిపారు. న్యాయవ్యవస్థలోని (12) రకాల పౌర సేవలను అత్యంత వేగంగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.మౌనిక, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డి.వెంకటస్వామి, ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు సురేష్ రెడ్డి, రవికుమార్, నగేష్, స్పెషల్ ఫోక్సో కోర్టు పిపి పద్మాకర్ రెడ్డి, ఏజిపి ఆనంద్ కుమార్, కోర్టు సిబ్బంది మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

మారినేని వెంకన్నకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మారినేని వెంకన్నను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్, గోపి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం శ్రీనివాస్ మాట్లాడారు. మార్నేని వెంకన్న గత నాలుగు దశాబ్దాలుగా వివిధ పదవులు నిర్వహిస్తూ ప్రజా సేవలో నిరంతరం పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నారని అన్నారు. శనిగాపురం గ్రామ సర్పంచ్‌గా, పిఎసిఎస్ చైర్మన్‌గా, మున్సిపల్ కౌన్సిలర్‌గా రెండుసార్లు గెలుపొందారని అన్నారు. మొదటిసారి కౌన్సిలర్‌గా గెలిచినప్పుడు టిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా రెండోసారి గెలిచి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారని అన్నారు. భవిష్యత్తులో వెంకన్న మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మూలగుండ్ల వెంకన్న, ఆడిటి శ్రీనివాస్, మారినేని రఘు, మారినేని కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఆర్కే

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం జరిగాయి. జనరల్ సెక్రటరీగా మరోసారి ప్రముఖ న్యాయవాది ఆర్కే ఘనపురం రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా కలువకొలను ప్రవీణ్ రాజు, ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీశైలం, ట్రెజరర్‌గా తొనుకునూరి సైదులు, జాయింట్ సెక్రటరీగా తాటికొండ కృపావతి, స్పోర్ట్స్ మరియు సాంస్కృతిక సెక్రటరీగా మాదగాని నాగరాజు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ,బొర్రా కుమార్‌లుఎన్నికయ్యారు.ఈ ఎన్నికలలో అధికారులుగా రావుల రఘురామ్ రెడ్డి, వల్లపు ఐలోని వ్యవహరించి అభ్యర్థులను ప్రకటించారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బార్ సభ్యుల సంక్షేమానికి, పౌరహక్కుల రక్షణకు పాటుపడుతూ తొర్రూర్ కోర్టు పరిధి ప్రజలకు విలువలతో కూడిన న్యాయ సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, వల్లపు మధుసూదన్, పొడకంటి యాకాబ్రహ్మం, మైలాపాక అశోక్, దరావత్ నగేష్, లింగాల శ్రీనివాస్, బానోత్ లాలు, జెల్ల భాస్కర్, జనార్ధన్, యాకేందర్, నర్కుటి గోపాల్, గంపల ప్రవీణ్, బాశిపంగు వెంకటేశ్వర్లు, క్లర్కులు తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-మరిపెడ



ఉపాధ్యాయ వృత్తిని మించిన మరో ఉద్యోగం లేదని వర వీర ఫౌండేషన్ చైర్మన్ మక్క అంజన్న గౌడ్ అన్నారు. బుధవారం కాజీపేట మండలంలోని రాంపూర్ హైస్కూల్లో సట్టు సోమయ్య పదవి విరమణ సమావేశంలో మరిపెడ మండలం జడ్పిఎస్ఎస్ ఎల్లంపేటకు చెందిన వారి శిష్యులు మక్కా అంజన్ గౌడ్, కంచనపల్లి ఉపేందర్, జరుపుల కాలునాయక్, లింగంపల్లి దయానంద్, కొండం రమేశ్ బాబు, పగిండ్ల లక్ష్మయ్య, బానోత్ జగన్, డీఎస్ జ్యోతి, డాక్టర్ రజిత కుమారిలు మాట్లాడారు. మేమందరం జీవితంలో స్థిర పడడంలో వారి పాత్ర కీలకమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం పూర్తిస్థాయిలో సామాజిక క్షేత్రంలో ఇంకా ఎంతో మంది జీవితాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోటి పూర్వ విద్యార్థులు టీచర్లు తదితరులు ఉన్నారు.

మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రావిరాల గ్రామంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడెల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. నెల్లికుదురు మండలం మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య గారి అత్త బుచ్చమ్మ రావిరాల గ్రామంలో మృతి చెందగా భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మృతి చెందడం బాధాకరమని అన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రత్యేక అండగా ఉండాలని కోరినట్లు తెలిపారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. వారితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణగౌడ్, మండల నాయకులు జిలకర యాలాద్రి, నెల్లికుదురు టౌన్ సెక్రటరీ ఆకుల కొమురెల్లి, సతీష తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా

- మాజీ ఎంపీ సీతారాం నాయక్

నవతెలంగాణ-గార్ల

గతంలో ఎంపీగా పనిచేసిన కాలంలో మానుకోట పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మేలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి ఏంటో పని చేసి చూపిస్తానని మాజీ ఎంపీ, బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బిజెపి పార్టీలోకి వెళ్లినట్లు చెప్పారు. మాజీ సియం కేసీఆర్ అహకార ధోరణితోనే బీఆర్ఎస్‌కు ఈ గతి పట్టిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రావూక విమల్ కుమార్ జైన్,రాష్ట్ర నాయక్ రాంచంద్రు నాయక్,జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు నాయకులు శశివర్ధన్ రెడ్డి, టి.నాగరాజు, జంపాల శ్రీను, జస్వంత్ ఠాకూర్, ఎ.రాము,గుగులోత్ దేవా తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు ఫ్రిజ్‌ల వితరణ

నవతెలంగాణ-గార్ల



మండల రెవెన్యూ కార్యాలయానికి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్ బుధవారం ఫ్రిజ్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో తహసిల్దార్ రవీందర్, ఎస్‌బిఐ బ్యాంక్, స్థానిక పోలీసు స్టేషన్, సిహెచ్‌సి హాస్పిటల్‌లకు బుధవారం ఫ్రిజ్‌లను అందించి దాతృత్వం చాటుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఫ్రిజ్‌లు అందించి నట్లు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జీనత్ కుమార్, డిప్యూటీ తహశీల్దారు సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

గడువులోగా సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవ తెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్, 2023-24, సంవత్సరం లక్ష్యం 38.039 మెట్రిక్ టన్నులని ఈ లక్ష్యాలను ప్రభుత్వం సూచించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత మిల్లర్లను ఆదేశించారు. లేని పక్షంలో సంబంధిత మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో (185) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో (125) ఐకెపి ఆధ్వర్యంలో (49) జీసిసి ఆధ్వర్యంలో (7) తదితర (4) కేంద్రాలను ఏప్రిల్ 1న ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్,గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితరు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు మ్యాశ్చర్, చూసి ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్, డీఎస్ఓ రాజేందర్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, మిల్లర్లు వెంకటేశ్వర్లు, తదితర సంబంధిత పాల్గొన్నారు.

ఘనంగా కుంజ రామన్న వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-గంగారం/ కొత్తగూడ



ములుగు నియోజక వర్గం కొత్తగూడ మండల కేంద్రంలోని మోకాళ్లపల్లి గ్రామంలో జరిగిన కామ్రేడ్ ఆదివాసి లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ కుంజ రామన్న 19వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆయన స్మారక స్థూపం వద్ద రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుంజ రామన్న మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని, జల్, జంగిల్, జమీన్ అనే నినాదాన్ని బుజాన వేసుకొని ఇతర ప్రాంతాల వారితో సమానంగా ఆదివాసి సమాజం అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన అవసరం అని భావించి ఉద్యమాలు తప్పనిసరి అని త్రికరణశుద్ధితో 35 యేళ్ళ పాటు ఉద్యమ జీవితంలో ప్రజాస్వామ్య, సామాజిక మార్పు కోసం అనేక సంఘాలను బలోపేతం చేస్తూ వెనుకబడిన కులలాను చైతన్య వంతులను చేస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ అడవి తల్లి ఒడిలో కన్నుమూయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంజ సూర్య కుసుమాంజలి, సీతక్క అభిమానులు, ఆదివాసి ఉద్యమ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేలుడు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- 1300 కేజీల పేలుడు పదార్థం పట్టివేత
- ఇద్దరు నిందితులు ఒక బొలెరో వాహనం స్వాధీనం
- జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ వెల్లడి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీరారం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులకు ఎదురుగా వచ్చిన ఒక బొలెరో ట్రాలీ వాహనం ఏపీ 36 టిఏ 3362లోని వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు ఆపి తనిఖీ చేయగా అందులో పేలుడు పదార్థాలు ఉండగా అందులో ఉన్న ఇద్దరిని అరెస్టు చేయగా ఒకరు పారిపోయారని పేలుడు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక తెలిపారు. బుధవారం మానుకోట టౌన్ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈ ఘటనలో నిందితులు అయిన జగిత్యాల జిల్లాకు చెందిన కస్తూరి కుమార్, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బాధావత్ కిషోర్‌ను అరెస్టు చేయగా జగిత్యాల జిల్లాకు చెందిన కస్తూరి సారయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనలో కస్తూరి కుమార్ అనే వ్యక్తి తండ్రి సారయ్య పేరుతో ఎమ్మెస్ వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ తెలంగాణ పేరుతో జగిత్యాల జిల్లాలో పేలుడు పదార్థాలు అమ్ముకోవడానికి లైసెన్స్ ఉందన్నారు. కానీ అతను జిల్లాలు దాటి తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పేలుడు పదార్థాలు అక్రమంగా సరఫరా చేసి అధికంగా డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిపారు. ఆటోట్రాలీలో 50 ఎలక్ట్రానిక్ డీటోనేటర్లను, 32 బాక్సులలో ఉన్న 6400 స్టిక్స్, 20 బాక్సులలో ఉన్న 180 స్టిక్స్ పవర్ బూస్టర్లను, 1300 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎప్పటికప్పుడు అక్రమ రవాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫీడ్ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కేసులో కృషి చేసిన మరిపెడ ఎస్సై తాహెర్ బాబా, సిబ్బంది కే.క్రాంతి, ఎస్.వెంకన్నలను ఎస్పీ అభినందించారు.

ఏప్రిల్‌లో టీడబ్ల్యూజెఎఫ్ రెండవ జిల్లా మహాసభ

- సభ్యత్వ నమోదుపై దృష్టి
- టిడబ్ల్యూజెఎఫ్, రాష్ట కార్యదర్శి బొక్క దయసాగర్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభను ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్నట్లు ఇందుకు త్వరితగతిన సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బొక్క దయాసాగర్ తెలిపారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సంఘం జిల్లా అత్యవసర సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు మహేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా కమిటీ ప్రతినిధులు హాజరై సంఘం సమస్యలను చర్చించారు. జిల్లా కార్యదర్శి టి.సదాశివరావు జిల్లాలో జరిగిన పరిణామాలను కార్యవర్గానికి వివరించారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజెఎఫ్ రెండవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. మట్టారి నాగేశ్వర్‌రావు అనే వ్యక్తి జిల్లా కార్యదర్శికి, కార్యవర్గానికి తెలియకుండా సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సంఘ నిర్మాణానికి కార్యవర్గం అంత సమిష్టిగా కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సంఘం తరపున పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, పక్క గృహాలు, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రాయితీ రైల్వే పాసులను, పునరుద్ధరించాలని రైల్వే శాఖను కోరినట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో నగదు రహిత చికిత్సను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మట్టారి నాగేశ్వరరావు ఏకపక్ష నిర్ణయాన్ని విరమించుకోవాలని సభ్యులు హెచ్చరించారు. నేడు జరిగే మహాసభను రద్దు చేయాలని ఏప్రిల్ మూడవ వారంలో జరిగే మహాసభ విజయవంతం చేయాలని కోరారు.

స్థానికంగా సభ్యత్వ నమోదు అనంతరం మహాసభ నిర్వహించాలని తీర్మానించింది. జిల్లా మహాసభలను గతంలో అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన మట్టారి నాగేశ్వరరావు ఏకపక్ష నిర్ణయాన్ని రాష్ట్ర కార్యవర్గం చర్చించి ఆయనపై చర్య తీసుకోవాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇస్లావత్ నరేష్, కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మరిపెడ

సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థుల మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్లమధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మధు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్న విద్యార్థుల మెస్, కాస్మెటిక్ చార్జీలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదని దుయ్యబట్టారు. మెస్‌చార్జీలు పెంచక పోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. మరిపెడ మండలంలో హాస్టళ్ల పట్ల జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తనిఖీలు నిర్వహించడం లేదన్నారు. చాలా మంది వార్డెన్లు సమయాపాలన పాటించడం లేదని అన్నారు. తక్షణమే సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి, సమయాపాలన పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వినయ్, పూజ తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ కట్టని వారి ఆస్తులు జప్తు

- మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. బుధవారం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆస్తి పనుల వసూలు పై స్టేట్ వైడ్‌గా పేరుకుపోయిన బకాయిల పైన సీరియస్‌గా ఉన్నందున పన్నుల వసూలు 100 శాతం లక్ష్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొర్రూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూలు మొండిపద్దులు ఉన్నాయని రేపటినుండి వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని, బకాయి దారులు తమ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీకి సిబ్బందికి సహకరించాలన్నారు. పెనాల్టీ పైన 90 శాతం మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకోవాలని, కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం-కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

నాటు సారా స్వాధీనం చేసుకొని వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శేరిపురం గ్రామానికి చెందిన లావుడియా రవి అనే వ్యక్తి 5 లీటర్ల నాటు సారా ఇంటి వద్ద అమ్మకానికి ఉంచగా పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని మైత్రి హాస్పిటల్, లక్ష్మీ హాస్పిటల్, చిన్నారి పిల్లల హాస్పిటల్, మన్మోహన్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ చట్టరీత్యా నేరమని అన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు, ధరల పట్టికను ప్రదర్శించాలని పేర్కొన్నారు. పట్టణంలో అనుమతి లేని చిన్నారి పిల్లల హాస్పిటల్, మన్మోహన్ రెడ్డి మల్టీస్పెషాల్టి హాస్పిటల్‌లను గుర్తించి అనుమతి లేనందున నోటీసులు ఇవ్వడం జరిగిందని వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి సిహెచ్. బిందు శ్రీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు బి.మహేందర్ రెడ్డి, పిహెచ్ఎన్ కావేటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల



రోగులకు ప్రభుత్వ వైద్యాన్ని అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రభుత్వ వైద్యులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. స్థానిక 30 పడకల సిహెచ్ ఆస్పత్రిని బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న ప్రభుత్వ వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పలు వార్డులను పరిశీలించి ఆసుపత్రి వైద్య అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో అవసరమైన మరిన్ని సేవలు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొరిక బలరాం నాయక్, ఎంపిపి బట్టు నాగరాజు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్, జిల్లా సూపరింటెండెంట్ వెంకట్రాములు, స్థానిక హాస్పటల్ సూపరింటెండెంట్ రమేష్, వైద్యులు రాజ్ కుమార్ జాదవ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : హెచ్ఎం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని దానికి వన్నె తెచ్చిన కాంతాల సోమిరెడ్డి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉద్యోగ వృత్తికి న్యాయం చేశారని కంటయపాలెం ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కంటయపాలెం ప్రభుత్వ పాఠశాలలో కాంతాల సోమిరెడ్డి ఉద్యోగ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 సంవత్సరాల వృత్తి జీవితంలో ఎందరో విద్యార్థులను ఆంగ్లభాష నైపుణ్యాలు వచ్చేలా చేసి ఉద్యోగ జీవితంలో స్థిరపడేలా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మపురం ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు, కరుణాసాగర్, బి.కల్పన, జయప్రద, జనార్ధన్, అశోక్, సువర్ణ, సుధాకర్, శ్రీనివాస్, రమేష్, సురేందర్, నాగరాజు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో 26, 27, 28న జాతరను నిర్వహించగా మంగళవారం రాత్రి అలంకరించిన గంపలతో మహిళలు నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు గుంటి చెరువు వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘంపెద్దలు, పూజారులు, మహిళలు, చిన్నారులు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

షీ టీం ఫిర్యాదుతో తక్షణ రక్షణ : ఎస్సై సునంద

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు షీటీంను ఆశ్రయించినట్లయితే తక్షణ రక్షణ కల్పించి సమస్యకు పరిష్కారం చూపుతారని షీటీం ఇన్చార్జి ఎస్సై సునంద అన్నారు. బుధవారం మహబూబాబాద్ మండలంలోని జమలపెళ్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సునంద మాట్లాడుతూ మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీ టీం నెంబరును సంప్రదించాలని కోరారు. ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు షీ టీమ్‌ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. షీ టీంకి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి సమాచారం అందజేస్తే తగిన చర్య తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమేష్,అరుణ, పార్వతి, మహిళా పోలీస్ అధికారులు ఊర్మిళా పాల్గొన్నారు.

ఆయుర్వేద మందులు సీజ్ - కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు



జనగామ కలెక్టరేట్ : అభ్యంతర కరమైన ప్రకటనలు ముద్రించిన ఆయుర్వేద మందులను సీజ్ చేసి కంపెనీ పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జనగామ డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వేద ఆయుర్వేదిక్ పంచకర్మ వెల్నెస్ సెంటర్లో తనిఖీలు నిర్వహించి స్టోన్స్ స్ప్రైట్ అనే ఆయుర్వేద మందును అభ్యంతరకరమైన ప్రకటనలు ముద్రించి విక్రయించినందుకు డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెడీమిస్ యాక్టివ్ 1954 ప్రకారం పంజాబ్‌కు చెందిన కంపెనీ పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తనతో పాటు ఈ దాడుల్లో వరంగల్ అసిస్టెంట్ ట్రక్ కంట్రోలర్ డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న డీసీఓ

- జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి డీసీఓ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, సహకార చట్టాలను నిర్వీర్యం చేస్తోందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మండిపడ్డారు. బుధవారం తాడిచెర్ల పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ చెప్యాల రామారావు, బీఆర్ఎస్ డైరెక్టర్లు పొట్ట రాజమ్మ రాజయ్య, మల్కా రాజేశ్వర్ రావు, మాచర్ల సురేష్, సుంకు రామును ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మాట్లాడారు. పిఏసిఎస్ రామారావుపై కాంగ్రెస్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నేపథ్యంలో సెలవులు పోను 18 రోజుల్లో సెక్షన్ 31 ప్రకారం ఈ నెల 26న ఫోరమ్ లేకుంటే అవిశ్వాసం విగిపోయినట్లుగా ప్రకటించకుండా డిసిఓ కాంగ్రెస్ కండువా వేసుకున్నట్లు వ్యవహరించారన్నారు. కాంగ్రెస్ సభ్యులు పెట్టిన అవిశ్వాసంపై రెండు రోజుల పాటు వాయిదా వేయడంపై డీసీఓ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ సభ్యులు సమావేశానికి గైహాజరవడంతో బీఆర్ఎస్ అవిశ్వాసం నెగ్గినట్లుగా తెలిపారు. బిఆర్ఎస్ డైరెక్టర్లు ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ఉండి రామారావుకు మద్దతు తెలిపినందుకు కతజ్ఞతలు తెలిపారు. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులను తప్పా బిఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకోమన్న కాంగ్రెస్ నేడు పలువురు బిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవడంపై సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల ఎంపీటీసీ-1 రావుల కల్పన మొగిలి, మాజీ సర్పంచ్ సుంకరి సత్తయ్య, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,మంథని మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, నాయకులు జక్కు రాకేష్, తాజాద్దీన్, మల్లేష్, సమ్మయ్య రాములు, నర్సయ్య పాల్గొన్నారు.

వేసవిలో సమృద్ధిగా తాగునీరు అందించాలి

- పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తనియా





నవతెలంగాణ-ములుగు/ఏటూర్‌నాగారం ఐటీడీఏ

వేసవిలో ప్రజలకు సమద్ధిగా తాగునీరు అందించాలని పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తనియా అన్నారు. బుధవారం ఏటూర్‌నాగారం మండలంలోని రాంనగర్ గోదావరి నది ఇంటెక్‌వెల్, వాజేడు మండలం లోని పుసూరు ఇంటెక్‌వెల్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి శ్రీజ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న పంప్‌హౌజ్‌ల ద్వారా అన్ని గ్రామాలకు తాగు నీరం దించాలని, సరఫరాలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... ఏటూర్‌నాగారం మండలం రాంనగర్ ఇంటెక్ వెల్ ద్వారా 57 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నామన్నారు. వాజేడు మండలం పూసూరు ఇంటెక్ వెల్ ద్వారా వెంకటాపూరం, కన్నాయిగూడెం, వాజేడు, ఏటూర్ నాగారం మండలాలలోని 256 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. మంగపేట మండలంలోని మూడు గ్రామాలకు కూడా పుసురు నుంచే తాగునీటినందిస్తున్నామన్నారు. రామప్ప పంప్ హౌస్ ద్వారా గోవిందరావుపేట ములుగు వెంకటాపూర్ మండలాలలోని 165 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నట్లు చెప్పారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 2,346 బోర్ వెల్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ కపాకర్‌రెడ్డి, గోదావరి నది లోని రాంనగర్, పూసూరు ఇంటెక్ వెల్‌ల పనితీరు, నీటి సామర్థ్యం, నీటి పంపిణీ విధానం తదితర అంశాలను ఉన్నత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎస్ఈ మల్లేశం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి కోరారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శబరిష్, రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రాతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ధైర్యంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , ఏటూరునాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

టీబీ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల డీఎంహెచ్ ఓ అల్లెం అప్పయ్య అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వద్ద బుధవారం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా ఆస్పత్రి నుండి ములుగు బస్టాండ్ వరకు చేరుకుని మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడారు. రెండు వారాలకు పైబడి దగ్గు రావడం, సాధారణంగా సాయంత్రం సమయంలో జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, తదితర లక్షణాలుంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ చేసుకొని జబ్బు తగ్గేంత వరకు మందులు వాడాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ పొగ తాగటం, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకునే వారు క్షయ బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ తిరుపతయ్య, డీపీపీఎం సమ్మయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, శారద, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా... 16 మంది గాయాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం మూలమలుపు వద్ద మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన 16 మందికూలీలు సమీపంలోని మిర్చి తోట పనులకు వెళ్లారు. మిర్చితోట పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో అదే గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద ట్రాక్టర్ వేగంగా రావడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ రోడ్డుపై పడగా కూలీలు మాత్రం రోడ్డు పక్కగల లోయలో ఒకరిపై ఒకరు పడడంతో కాళ్లు, చేతులు విరిగిపోయాయి. కొంత మందికి తలలకు తీవ్ర గాయాలఅయ్యాయి. హుటాహుటిన 108లో ఏటూరు నాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఇందులో నలుగురు పరిస్థితి విషమించడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు తుమ్మల భిక్షంరెడ్డి మృతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల బిక్షం రెడ్డి వద్ధాప్యంతో మతిచెందారు. ఆయన మతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్ణారెడ్డి అన్నారు. బిక్షం రెడ్డి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం సూడి కష్ణారెడ్డి మాట్లాడుతూ.... తుమ్మల బిక్షం రెడ్డి ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ ములుగు డివిజన్ సెక్రెటరీగా పనిచేశాడని, ఉమ్మడి జిల్లా జిల్లా కమిటీ సభ్యులుగా కూడా కొనసాగి అనేక సేవలందించినట్లు గుర్తు చేశారు. ఏజెన్సీ ఏరియాలో గిరిజనుల, దళితుల, బడుగు బలహీన కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, వంక రాములు కుమ్మరి శీను, గ్యానం వాసు ఎండి దావూద్, గఫూర్ భాష, ప్రవీణ్, బొచ్చు సంజీవ,కడారి నాగరాజు,కారం రజిత, మంచాల కవిత ఉమ్మడి ఉపేంద్ర చారి, అంబాల మురళి తదితరులు పాల్గొన్నారు.


కొలువు దీరిన నాగులమ్మ

నవతెలంగాణ-మంగపేట

ఆదివాసీ సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహిస్తున్న సుంకు పండగలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజల నడుమ నాగులమ్మ కొలువు దీరింది. ఆలయ ప్రధాన పూజారులు బాడిశ రామకష్ణ స్వామీ, నాగ రమేష్ ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క, పగిడిద్దరాజు, ఘడికమారాజు, ఎర్రమ్మ, కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ పూజలు చేసి ఏల్పుల జెండాలను అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గద్దె వద్ద వడ్డెలు ,ఆర్తిబిడ్డల సారకలు(డోళ్లు)తో ఆడించారు. ఆద్యంతం గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతున్న ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, మూయబోయిన శివ ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య, సాంబయ్య రమేష్, నరేష్ పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడిగా బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



సీఐటీయూ నూతన జిల్లా అధ్యక్షుడిగా బందు సాయిలు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవ నంలో జరిగిన జిల్లా విస్తృస్థాయి సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు జే వెంకటేష్ లు నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, జయప్రద, రాజబాబు, కార్యదర్శిగా చెన్నూరి రమేష్, సహాయ కార్యద ర్శులుగా ఆకుదారి రమేష్, అడప సంతోష్, కోశాధికారిగా కొండ లక్ష్మిల తో పాటు 23 మందితో జిల్లా కమిటీని ప్రకటించారు.

తాగునీటి సమస్య తలెత్తొద్దు : డీఆర్డీఓ

నవతెలంగాణ-గణపురం

రానున్న వేసవిలో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని డీఆర్డీఓ పి నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని నీటి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు మరమ్మతు చేయాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, చేతిపంపులు పరిశీలించారు. అనంతరం నర్సరీని, పల్లె ప్రకతి వనాలను సందర్శించారు. ఆయన వెంట ఎస్‌బీఎఫ్ కోఆర్డినేటర్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, టీఏ నవ్య ఫీల్డ్ అసిస్టెంట్ సారంగపాణి, తదితరులు ఉన్నారు.

ప్రజలు, నాయకులు సహకరించాలి : డీఎస్పీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు,అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు కోరారు. రాబోయే ఎన్నికల దష్ట్యా బుధవారం మండలంలోని పెద్ద వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడినా, ఒక వర్గాన్ని, వ్యక్తులను లేదా పార్టీలని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, స్థానిక ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటికే ఓ సీ-2ను సందర్శించిన డైరెక్టర్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికే ఓసీ-2 ఉపరితల గనిని డైరెక్టర్ (పిపి)వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఆర్థిక సంవత్సరం చివరి దశలో ఉన్నందున గని, ఏరియా అధికారులతో ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు. లక్ష్య చేధనలో వెనుకబాటు గురించి ఆరా తీసి, సరైన మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావు, ఏజెంట్ రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కష్ణయ్య, గని మేనేజర్ కృష్ణ ప్రసాద్, సీనియర్ అండర్ మేనేజర్ కాలేశా, సర్వే అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఓటు హక్కును వినియోగించుకోవాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ కమీషనర్ టి రాజేశ్వర్ సూచించారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్ నుండి గణేష్ చౌక్, అంబేద్కర్ సెంటర్ వరకు వరకు మెప్మా సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ... 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యానికి మనుగడని, ప్రజా స్వామ్యాన్ని కాపడటానికి క్రమం తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మానవునికి ఓటు చాలా విలువైనదనీ, ఓటుతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉం టుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట హక్కు వినియోగంతోనే దేశ ఉద్ధరణకు పాటుపాడే నాయకున్ని ఎన్నుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా అధికారులు, బీఎల్ఓల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు సల్ల తిరుపతయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ సంఘం ద్వారా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌పై చర్చించారు. కూల్ వాటర్ క్యాన్ డోర్ డెలివరీకి రూ.30, ప్లాంట్ వద్ద అయితే రూ.20, నార్మల్ క్యాను అయితే రూ.10, ప్లాంట్ వద్ద రూ.5, కాయిన్ బాక్స్ ద్వారా రూ.5కాయిన్‌తో తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు ఎండీ ఇబ్రహీంఖాన్, తోట సుధాకర్, చీర్ల తిరుపతిరెడ్డి, సంఘం సభ్యులు ఎనమంద్ర వామన్ రావు, పిడుగు సమ్మయ్య, సర్వర్, రామలింగం, శ్రీనివాస్, సీఈవో రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్‌శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికపుడు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ,హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షేడ్ నెట్‌లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్యాడీ క్లీనింగ్ మిషన్లను, తేమా శాతాన్ని కొలిచే మాయిచ్చర్ మిషన్లను, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కవావాల్సిన గన్ని బ్యాగులను ముందే సిద్ధం చేసుకోవాలని అన్నారు. ట్యాగింగ్ లేని మిల్లులకు ధాన్యం తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నాణ్యత పాటిం చేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిగిలిన సిఎంఆర్‌ను మే చివరి వరకు పూర్తి చేయాలన్నారు. సమస్యల నివృత్తి కోసం పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని పాల్గొన్నారు.

మున్సిపాలిటీని తీర్చిదిద్దాలి

వ్యర్థాలు నుండి ఆదాయం సమకూరేలా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని జిల్లా కలెకర్ భవేశ్ మిశ్రా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా, ఇంటి పన్నులు వసూళ్ళ, ఇంటింటి నుంచి వ్యర్థాలు సేకరణ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరాపై ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. మంచి నీటి వాల్స్ రిపోర్టు, బోర్ వెల్స్ మ్యాపింగ్, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అంశాలపై నివేదిక అందజేయాలన్నారు. డ్రైనేజీల ఆక్రమణను, అక్రమ నిర్మాణాలను అరికట్టాలన్నారు. డీఆర్‌సీసీ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ వాహనాల వినియోగంపై నివేదిక అందజేయాలన్నారు. చేపట్టిన పనులు, మంజూరైన గ్రాంటు నిధులు, పెండింగ్ పనులు, పెండింగ్ నిధులు, చెల్లించిన నిధులపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. 100శాతం పన్నుల వసూలు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ త్రినాథ్, ఎఈ మానస, మేనేజర్ స్వామి, డిపిఓ సునీల్, ఆర్ఐ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావుపై కాంగ్రెస్ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపో యినట్లు జిల్లా అధికారి శైలజ పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మాన సమావేశం అడ్మినిస్ట్రేషన్ కారణమంటూ బుధవారం వాయిదా వేసిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి అవిశ్వాస నోటీసు ఇచ్చిన సభ్యులు గైర్హా జర్ అయ్యారు. దీంతో ప్రస్తుత చైర్మన్ చెప్యాల రామారావే చైర్మన్‌గా పూర్తి బాధ్య తలు నిర్వర్తించనున్నట్లు ఆమె ప్రకటించారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహ కార సంఘం ఎన్నికల్లో 13 మంది డైరెక్టర్లకు ఐదుగురు కాంగ్రెస్, ఎనిమిది మం ది బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా 8మంది డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి చేపట్టిన మల్లారం గ్రామానికి చెందిన చెప్యాల రామారావు పై అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చారు. ఆ డైరెక్టర్లలో వైస్ చైర్మన్‌గా పదవి చేపట్టిన మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్ బానోత్ సర్వినాయక్ అనే ఇద్దరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు ఏడుగురు సభ్యులతో అవిశ్వాస తీర్మానానికి నోటీసిచ్చారు. కాగా జిల్లా అధికారి శైలజ ప్రకటించిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు గైర్హాజరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీకి నాయకులకు చెంపపెట్టు అయినట్లు పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు, బీఆర్ఎస్ డైరెక్టర్లను అభినందించి సన్మానించారు.



బాధితులకు న్యాయం చేయాలి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధ వారం జిల్లా పోలిస్ కార్యాలయంలో జిల్లా పరిధి డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పోలిస్‌స్టేషన్‌లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు. ఆయా కేసులకు సంబంధించి అధికారులు సేకరిస్తున్న అధారాలను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల దష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్ట్‌లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయాలన్నారు. జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకొని నేరస్తులను పట్టుకోవాలని, సొత్తును రికవరీ చేసి బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు రామకష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి, కాటారం చిట్యాల, మహాదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, నాగార్జున రావు, మల్లేష్ , రాజేశ్వర్ రావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వెంకటస్వామి ఆశయాలు కొనసాగించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వెంకటస్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ త్యాగాల పునాదులపైననే ఏ ఉద్యమాలైన నిర్మించబడుతాయన్నారు. వెంకటస్వామి18 సంవత్సరాల సర్వీస్‌ను త్యాగం చేసి జీవితాన్నంత ఉద్యమానికి అంకితం చేశారని వివరించారు. సమయపాలనలో, ఆర్థిక క్రమశిక్షణలో, మిలిటెంట్ పోరాటంలో నేటి తరానికి ఆయన ఆదర్శనీయులు అన్నారు. రీ గ్రూప్ స్కేల్స్ సాధనలో, ఉపాధ్యాయులకు సెలవులు సాధించడంలో, హెచ్ఆర్ఏ సాధించడంలో అప్పారి కషి కనిపిస్తుందన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి యుటిఎఫ్ కార్యకర్త సంఘ బలోపేతానికి కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ రామయ్య, ఉపాధ్యక్షురాలు రమాదేవి, జిల్లా కార్యదర్శులు సురేందర్, తిరుపతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.



మంటలు ఆర్పే దిశగా ఎయిర్ బోయర్లు.... స్పందించిన అటవీశాఖ



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లాలోని పస్రా, తాడ్వాయి, ఏటూరునాగారం, కమలాపురం అడవుల్లో అగ్ని అడవుల్ని దహించి వేస్తుందని నవతెలంగాణ దినపత్రిలో బుధవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు అదే రోజు అడవుల్లో మంటలను ఆర్పే ప్రయత్నంలో ఉన్నారు. మూడు రోజులుగా మంటలు అడవుల్ని చుట్టుముట్టడంతో అడవులన్నీ మంటలు వ్యాపించాయి. ముఖ్యంగా అడవుల్లో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న గుత్తి కోయిల పరిస్థితి దారుణంగా మారడంతో హుటాహుటిన ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించారు. ఫారెస్ట్ సిబ్బంది ఎయిర్ బోయర్లతో గాలి పంపుల సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేయిస్తున్నారు. కొంతమంది గుత్తికోయలు కూడా వారి చుట్టుపక్కల పరిసరాల్లో ఉన్న మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అటవీశాఖ జిల్లా ఉన్నతాధికారి రాహుల్ కిషన్ మంటలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అటవీశాఖ పెట్రోలింగ్ టీం ఏర్పాటు చేయించి, ములుగు జిల్లాలోని ఆయా అటవీ ప్రాంతాల్లో కారు చిచ్చు మంటలను అర్పడానికి ఫారెస్టు శాఖ అప్రమత్తమైంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్ కౌంటర్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఛత్తీస్ గడ్ లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. బుధవారం బీజాపూర్ జిల్లాలోని చికుర్భస్తీ, పుస్నాక అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారంతో కూంబింగ్ చేపట్టగా.. భద్రతా బలగాల రాకను పసిగట్టి మావోయిస్టులు కాల్పులకు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపడంతో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు. మిగతా మావోయిస్టుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, మావోయిస్టుల మతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో ఓ మహిళా మావోయిస్టు మృతదేహం కూడా ఉందని వెల్లడించాయి. మావోయిస్టుల డంప్‌లో భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలను గుర్తించామని అధికారులు వెల్లడించారు



రైతులకు సాగునీరు అందించాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ

కాలేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి రైతులకు నీళ్ల అందించకుండా ముఖ్యమంత్రి రాజకీయం చేస్తున్నాడని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామ శివారులో వరి పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని తెలుసుకుని పంటలను పరిశీలించారు. రంగయ్యపల్లి గ్రామం రైతు కాంతాల నారాయణరెడ్డి పొలాన్ని పరిశీలించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ఇదే మాసంలో సమద్ధిగా నీరు అందించామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నీల్లు అందించకపోవడంతో రైతుల దినపరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ నీళ్ల ద్వారా ఉమ్మడి రేగొండ మండలంలో 193 ఎకరాలు ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రైతుల బాధ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఆలోచన చేస్తున్నాడని ఆరోపించారు. చేరికలపై దష్టి పెట్టి రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు. 100 రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి గద్దెనెక్కిన సర్కార్లు కాలేశ్వరం గేట్లు తెరవడం చేతకాక పార్టీ ఫిరాయింపులు గేట్లు తెరిచిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్టపరిహారంతో పాటు రైతుబంధు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు ఉన్నారు.

మల్లూరు హుండీ లెక్కింపు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీలను బుధవారం పరకాల డివిజన్ పరిశీలకుడు అనిల్ కుమార్, ఈఓ సత్యనారాయణల ఆధ్వర్యంలో లెక్కించారు. ఎనిమిది హుండీల ద్వారా గడిచిన 75 రోజులలో సందర్శకుల నుండి వచ్చిన కానుకలను లెక్కించగా రూ.8,73,693 ఆదాయం సమకూరినట్లు ఈఓ సత్యనారాయణ వెల్లడించారు. ఈశ్వర్ చంద్ శర్మ రాఘవ చార్యులు, పవన్ కుమార చార్యులు, శ్రీ వారి సేవా సమితి మణుగూరు సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

ఎస్‌టియు ములుగు జిల్లా శాఖ

నవతెలంగాణ - ములుగు

సర్వీసులో ఉన్న టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరప సతీష్ కుమార్, ఎల్ల మధుసూదన్ ప్రకటనలో కోరారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు రెగ్యులర్ డైట్, బిఎడ్ అభ్యర్థులతో సమానంగా టెట్ నిర్వహించడం సమం జసం కాదని పేర్కొన్నారు. 50ఏండ్ల పైబడి, 2010కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సిలబస్ లో ఉన్న అసంబద్ధ అంశాలను తొలగించి ఆయా సబ్జెక్టుల మీదనే మాత్రమే పరీక్ష నిర్వహించాలని అన్నారు. గతంతో పోలిస్తే ఫీజు భారం ఐదు రెట్లు పెరిగినందున ఫీజును తగ్గించాలని అన్నారు. కామన్ క్వాలిఫయింగ్ మార్కులను నిర్దేశించాలని కోరారు.

హామీని నెరవేర్చిన 'అయిలి మారుతి'



నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాల్ పల్లి : భాస్కర్ గడ్డ కు చెందిన నిరుపేద ఆదివాసి బిడ్డ ఇటీవల మరణించగా 11వ రోజు దినాకర్మ కూడా చేయించలేని వారి నిరుపేద పరిస్థితి తెలుసుకొని వారికి మాట ఇచ్చారు. బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి సొంత ఖర్చులతో ఆ ఆదివాసి బిడ్డకు చేయూతనిచ్చారు. అలాగే వారి పిల్లలకు వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషణ, యూత్ ఇన్చార్జ్ చింతకింది, ప్రచార కార్యదర్శి, పిడుగు ఓదెల్, గణపతి తదితర సభ్యులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పలుగుల గ్రామానికి చెందిన నిట్టూరి అనిల్ అకాల మరణం పొందారు. బాధిత కుటుంబానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు యూత్ తరుపున రూ.10000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మానేం మహేష్, వడ్లకొండ సమ్మయ్య, ఒద్ది చంద్రయ్య మచ్చ కిష్టయ్య, డాక్టర్ శెంకర్, మచ్చ రాజయ్య, నిట్టూరి సంపత్, మంద సంతోష్, లేతకారి శెంకర్, మంద వినోద్ మంద రవి, జిల్లాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్టీఐ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మినారాయణ తండ్రి ఏనుగు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని యునైటెడ్ ఫోరమ్ ఆర్టీఐ కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య బుధవారం పరామర్శించారు.

మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ మాజి సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అందే సత్యనారాయణ భార్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆమె భౌతికదేహానికి పూలమాలవేసి నివాళులర్పించచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతుపై విత్తన భారం ?

- పెరిగిన బిటి పత్తి విత్తనం ధర
- గతేడాదితో పోలిస్తే ప్యాకెట్ పై రూ.11 అదనం
- కొత్త ప్రభుత్వంలో విత్తనాల సబ్సిడీపై ఆశలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వచ్చే వానాకాలం (ఖరీఫ్)లో బిట్ పత్తి విత్తన ధర స్వల్పంగా పెరిగింది.475 గ్రాముల పరిమాణం కలిగిన బిటి-2 ప్యాకెట్ ధర గతేడాది రూ.853 ఉండగా, ఈసారి రూ.864 పెంచారు.దీని ప్రకారం. ఒక్కొక్క ప్యాకెట్ పై రూ.11అదనపు చెల్లించాల్సి ఉంటుంది. పెరిగిన ధర ప్రకారం రైతులపై సుమారుగా రూ.6.50 లక్షల భారం పడనుంది వరి, కంది,పెసర తదితర విత్తనాలను కొద్దీ రోజుల్లోనే ప్రకటించనున్నారు. నాలుగేళ్లుగా విత్తన సబ్సిడీ ఎత్తివేయడంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా కొత్త ప్రభుత్వం సబ్సిడీ వర్తింపజేయనుందోమోనని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. మండలంలో 8,907మంది రైతులు ఏటా పత్తి,మిర్చి,వరి తోపాటు వివిధ రకాల పంటలు 18,300 ఎకరాలకు పైగా సాగులోకి వస్తుంది. ఇందులో పత్తి 5.800 ఎకరాలు సాగులోకి రావడంఆనవాయితీగా వస్తుంది. మండలంలోని రైతులు అత్యధికంగా చూపే బిటి-2-విత్తన ప్యాకెట్లు (475 గ్రాముల ప్యాకెట్) సీజన్ లో 50 వేల నుంచి 80 వేల ప్యాకెట్ల వరకు అవసరం ఉంటాయి. రైతులు ఒక్కొక్క ఎకరాకు రెండున్నర ప్యాకెట్ల వరకు విత్తడానికి వాడుతుంటారు.ఈ ప్యాకెట్‌లో 450 గ్రాముల బిటి,మరో 25 గ్రాముల నాన్ బిటి విత్తనాలు ఉంటాయి.ప్యాకెట్ గతేడాది రూ. 853 లభించింది. ఈ సారి విత్తన కంపెనీలు ఒక్కొక్క ప్యాకెట్ పై రూ.11 పెంచగా ప్రస్తుత ధర రూ.864 కు చేరింది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడినట్లుగా తెలిసింది.దీని ప్రకారం మండల రైతాంగం పై రూ.6.50 లక్షల భారం పడనుంది. బిట్-1 రకానికి చెందిన విత్తన ప్యాకెట్ల ధరల్లో మార్పులేదు.గతేడాది ఈ విత్తన ప్యాకెట్ ధర రూ.635 ఉండగా ఈ సీజన్ లోనూ అదే ధరను కొనసాగించడానికి నిర్ణయించినట్లుగా తెలిసింది. కాకపోతే ఈ విత్తనాలు మండలంలో తక్కువగా వాడతారు. సీజన్ మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న దష్ట్యా నిల్వలు తెప్పించడానికి వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోంది.

వీటికి సబ్సిడీ అమలైయ్యేనా.?

మండలంలో ఈసారి వరి సాగు భారీగా 12.650 ఎకరాల్లో అయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది.ఇందుకోసం మండలంలో వివిధ రకాల వరి విత్తనాలు 4 వేల క్వింటాళ్లకు పైగా అవరమవుతాయి.గతేడాది తెలంగాణ సోనా విత్తనాలు క్వింటాలుకు రూ.3.400కు పైగా ఎంటియూ రకం రూ.3,100 పైగా ధరకు గతేడాది లభించాయి.వచ్చే వానాకాలం ధర ఏవిధంగా ఉండబోతుందో ఎదురు చూడాల్సిందే. కంది, పేసర ధరలు కొద్దీ రోజుల్లోనే రానున్నాయి.కొత్త ప్రభుత్వం సబ్సిడీ పునరుద్దిస్తే తమకు మేలు జరుగుతుందనే ఆశతో రైతులు ఉన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి నాగబలి





- ముగిసిన నరసింహుడి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని సుప్రసిద్ధ శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి జాతర వైభవంగా జరిగింది. బుధవారం ఆలయ పూజారులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వేల సంఖ్యలో జనం తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి, అండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో మండపానికి తీసుకెళ్లి నాగబలి వేడుకలను నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నలుమూలల నుండి జనం తరలివచ్చారు. కాగా నాగబలితో నరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. జాతరలో సేవలందించిన ప్రత్యేక అధికారులకు, పోలీస్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థులకు, పారిశుధ్యకార్మికులను ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఈవో శ్రీనివాసులు సన్మానించి అభినందనలు తెలిపారు. కోడవటంచ గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టామని గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేశామని తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసామని స్పెషల అధికారి మైథిలి, పంచాయతీ కార్యదర్శి అమూల్య అన్నారు. జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఆలయ చైర్మన్ తెలిపారు. ఎలాంటి ఇబ్బందు లేకుండా జాతరను విజయవంతం చేశామని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

రైతుల పరిస్థితి దయనీయం

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-రేగొండ

నీళ్ల లేక చేతికందే దశలో పంటలు ఎండి రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివారు లో రైతు మైస రమేష్, వెన్నెల శ్యామ్ కు చెందిన పంటలను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తో ఫోన్‌లో మాట్లాడారు. పంట నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పంటలు ఎండక ముందే ప్రభుత్వం కాలువల ద్వారా నీరు అందించాలని అన్నారు. ఇప్పటికే నీళ్ల లేక ఎండిపోయిన పంటలకు గుర్తించి రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు లెంకాల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుర నర్సింగరావు, గోపు



బిక్షపతి, బింగి బిక్షపతి, పసుల అశోక్, మడి కంటి ప్రభాకర్, చింతల అనిల్, నేరెళ్ల చరణ్, రాజు, దుంపేటి పోషాలు, గూటం బుచ్చిరెడ్డి, సామల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి సేవలు అభినందనీయం : పీఆర్టీయూ



నవతెలంగాణ - ములుగు

పాపి రెడ్డి సేవలు అభినందనీయమని పిఆర్టియు రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షులుపులి సరోత్తం రెడ్డి అన్నారు.అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు గుండా భాస్కర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సభకు సరోత్తం రెడ్డి హాజరై మాటాడారు. 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా అత్యుత్తమ సేవలందించి అందరి అభిమానాన్ని చూరగోని ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరుపొందాడని అన్నారు. ప్రభుత్వ బడులకు సకల సౌకర్యాలు కల్పించి బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలలను లిసెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని, తగిన నిధులను కేటాయించాలన్నారు. అనంతరం అబ్బాపురం పాఠశాలలో సుమారుగా ఏడు సంవత్సరాలు సుదీర్ఘ సేవలందించిన పాపిరెడ్డిని సత్కరించారు. రిటైర్డ్ జిల్లా విద్యా శాఖ అధికారి వై చంద్రమోహన్, ఉపాధ్యాయ సంఘం నేతలు సల్లగొండ పద్మాకర్, ఉపాధ్యాయులు చందాల రామయ్య, సురేందర్ ప్రభావతి రవీందర్ శ్రీధర స్వామి రమేష్ జ్యోతి రాజిరెడ్డి, డాక్టర్ శ్రీనివాస చారి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బొల్తా...



నవతెలంగాణ-గణపురం

మండలం కొత్తపల్లి సమీపంలో ములుగు నుండి భూపాలపల్లి వెళుతున్న కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని గచ్చిబౌలి ఎస్బిఐ బ్యాంక్ లో మేనేజర్‌గా పనిచేస్తున్న తాళ్లపల్లి రాజేష్ తన కొడుకుతో కలిసి ములుగులో వారి బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి తన సొంత ఊరు భూపాలపల్లి వెళ్తున్న క్రమంలో కొత్తపల్లి ప్రధాన రహదారిపై కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలి : ప్రజా సంఘాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలైన సబ్సిడీ గ్యాస్, జీరో విద్యుత్ బిల్లు,ఇందిరమ్మ ఇండ్లు తదితర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్,దయ్యం పోచయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు,ప్రయివేటు ఆపరేటర్లు ఆన్లైన్ చేయక పోవడం వల్ల లబ్దిదారులు కరెంట్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ కోల్పోయారని ఆరోపించారు. పేద ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో లబ్దిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తు లు తీసుకుందని అన్నారు. కాని మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్ల తప్పిదాలు చేసి దరఖాస్తులను సరిగా ఆన్లైన్ చేయక పోవడం వల్ల లబ్దిదారులు ప్రభుత్వ సబ్సిడి లను కోల్పోయారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల,ఆపరేటర్ల నిర్లక్ష్యం వల్ల లబ్దిదారులు మళ్ళీ దరఖాస్తులు మండల కార్యాలయంలో అందజేయడం వల్ల జిరాక్స్ రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా నిర్లక్ష్యం వహించినందుకు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ

- జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ప్రేమలత

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ మైనార్టీల సంక్షేమ శాఖ ధ్వర్యలో యుపిఎస్సి, సిఎస్ఏటి - 2025 పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఈపి ప్రేమలత తెలిపారు. మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ ో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందన్నారు. యుపిఎస్సి, సిఎస్ఎటి - 2025 సివిల్ సర్వీసెస్ ఏపిటిబిటియుడిఇ టెస్ట్‌లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల లోని సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థుల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఆన్ లైన్ www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. ఏప్రిల్ 12 చివరి తేదీ అని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న అన్ని జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికఆదాయం రూ. 5 లక్షల కన్నా తక్కువగా ఉండాలని, అర్హులైన మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.